05ATP27_05ATP27.qxd 02-08-2023 PM 11:10 Page 1



# గర్భిణీలు, బాలింతలకు టేక్‌హోం రేషన్ పంపిణీ



టేక్‌హోం రేషన్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఆగస్టు 02, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని నామగొండ్ల వీధి అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం 12 మంది గర్భవతులు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద టేక్‌హోం రేషన్‌ను శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీకుమారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో అంగన్ కేంద్రాల్లోనే మధ్యాహ్న భోజనం తినిపించే వారమని, అయితే పలు కారణాల రిత్యా అది అమలు చేయడం ఇబ్బంది కరంగా మారడంతో ప్రభుత్వం టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలియజేశారు. ఈ టేక్‌హోం రేషన్ పంపిణీలో నెలకు న్యూట్రిషన్ కలిపిన 3 కెజిల బియ్యం, కందిబేడలు 1 కెజి, ఆయిల్ అరలీటరు, 13 గుడ్లు, పాలు రెండున్నర లీటర్ అందజేయడం జరుగుతోందని తెలిపారు. అంగన్‌వాడీ సెంటర్‌లో ఎఫ్ఆర్ఎస్ యాప్‌ద్వారా గర్భవతులు, బాలింతలకు రేషన్ పంపిణీ చేసే సమయంలో అవినీతికి తావు లేకుండా అర్హులైన వారికి మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని అంగన్‌వాడీ సెంటర్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఆటపాటల ద్వారా చక్కటి విద్యను అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గాయత్రి, సూపర్‌వైజర్లు పుష్పలత, పార్వతి, సర్పంచ్ రాధ, జడ్పిటి గంగాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాధ, ఉమాదేవి, ఫర్హాన, స్వాతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పలు అంశాలపై విద్యాశాఖ అధికారులతో డిఇఓ సమీక్ష



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డిఇఓ

**కొత్తచెరువు, ఆగస్టు 02, ప్రభాతవార్త**

శ్రీ స త్య సా ంఇ జిల్లాలోని 32 మండలాలకు చెందిన ఎంఇఓ -1, ఎంఇఓ-2 అ ది కా ం ల కు ం కొత్తచెరువు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారులను ఉద్దేశించి డిఇఓ మాట్లాడుతూ, వారి మండలాల పరిధిలో ఉన్నటువంటి మనబడి నాడు-నేడు పనులపై పురోగతిని పరిశీలించి వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్లను ప్రతి ఒక్క విద్యార్థికి అందజేయాలన్నారు. డ్రాపౌట్స్ లేకుండా చూడాలన్నారు. 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన ట్యాబుల వినియోగం, బైజ్యూస్ పాఠ్యాంశాలపై విద్యార్థులకు వివరించాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలను తరచూ పర్యవేక్షిస్తుండాలని, అక్కడున్న లోపాలను సరిదిద్దాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ రంగస్వామి, ఎడి-2 రామకృష్ణ, ఎంఇఓలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కార్యకర్తకు ఆర్థిక సాయం



వైకాపా కార్యకర్త నాగేష్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

**కొత్తచెరువు, ఆగస్టు 02, ప్రభాతవార్త**

ఇ ట ీ వ ల కొ త్త చె ర ం వు వడ్డెర కాలనీకి చెందిన యూత్ కన్వీనర్ పేయింటర్ నాగేష్ ధర్మవరం రహదారిలో జరిగిన ద్విచక్ర ప్రమాదంలో గాయపడడంతో ఆయనను వైకాపారాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, ఆయనతనయుడు చక్రధర్ రెడ్డిలు బుధవారం పరామర్శించారు. ఈ ప్రమాదంలో నాగేష్‌కు ప్రక్కటెముకలు విరగగా చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వారు నాగేష్ స్వగృహానికి వెళ్ళి ప్రమాద సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని తనతోపాటు పార్టీ అండ ఉంటుందని ధైర్యంచెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు రూ.10 వేలను వైద్య ఖర్చులనిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అలాగే మేదర వీధిలో నివాసముంటున్న వైకాపా సీనియర్ కార్యకర్త వడ్డె పాపన్న సతీమణి ఆరోగ్య పరిస్థితి బాగా లేకపోవడంతో ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. సోమశేఖర్ రెడ్డి వెంట వైకాపా నాయకులు లోచర్ల రాజారెడ్డి, మాజీ ఎంపిపి నారాయణ, సాలమ్మగారి శివప్రసాద్, పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీలకు,బాలింతల ఆరోగ్యమే వైఎస్సార్ సంపూర్ణ పోషణ

**- తహశీల్దార్ రంగనాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

**గోరంట్ల,ఆగష్టు 2,ప్రభాత వార్త:** గర్భిణీలు,బాలింతలు అంగన్వాడి సెంటర్‌కు వచ్చేందుకు ఇబ్బంది పడకూడదని ముఖ్య ఉద్దేశ్యంతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తహశీల్దార్ రంగనాయకులు,సూపవర్‌వైజర్ రజితల ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భవతులు,బాలింతల ఇంటికి సరుకులు పంపిణీ చేసే విధంగా ప్రతి అంగన్వాడి కార్యకర్త చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని తెలిపారు.ఆదేవిధంగా గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీలామూర్తి, సర్పంచ్‌లు గంగప్ప, ఆంజనేయులు, ఎంపి టిసి మంజునాథ్ గౌడ్,పాలసముద్రం పంచాయతీ కన్వీనర్ గోవిందరెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు త ది త ర ం ల ం పాల్గొన్నారు.



కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం →

# ముత్తకూరులో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

**గుడిబండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ముత్తకూరు పంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంలో ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని తెలిపారు. తదనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామారావు, తహశీల్దారు నాగభూషణం, జడ్పి టిసి భూతరాజు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సర్పంచు జగదాంబ కిష్టప్ప, ఎంపిటిసి సుశీల, ఎపిఓ భార్గవి, టెక్నికల్ అసిస్టెంట్ దాస్, ఫీల్డ్ అసిస్టెంట్ జయరామ్, ఆనంద్, పంచాయితీ అధ్యక్షులు నగేష్, శ్రీధర్‌మూర్తి, లాయర్ గోపాల్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, పుట్టరాజు, యానిమేటర్ మంజునాథ్, ధనుంజయ, ఉమేష్, భీమరాజు, రామచంద్రప్ప, మడకశిర ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, ఇటికెపల్లి కాంతరాజు, డీలర్ రంగనాథ, పాండు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టేక్ హోం రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

**గుడిబండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు ప్రధాన కార్యాలయంలో సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టేక్ హోం రేషన్ కార్యక్రమంలో గర్భవతి, బాలింతలకు ఇంటికి ఇచ్చిన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు అనిమియా రాకుండా సుఖప్రసవంతో తల్లి బిడ్డ క్షేమంగా ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనివ్వాలని సూచించారు. అలాగే ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు యూనిఫాం చీరలను, 3 సంవత్సరాల నుంచి 6 సంవత్సరాల పల్లలకు పలక, బలపం, కలర్ పెన్సిల్స్ పంపిణీ చేశారు. తదనంతరం 7 నెలల నుంచి 3 సంవత్సరాల పిల్లలకు బాలామృతం, 13 కోడిగుడ్లు, 1.5 లీటర్స్ పాలను అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, తహశీల్దారు నాగభూషణం, ఎంపిడిఓ రామారావు, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, సూపర్‌వైజర్ కమలమ్మ, బిపిసి శ్రీదేవి, అంగన్‌వాడీ లీడర్లు నాగమణి, మహాదేవమ్మ, లక్ష్మిదేవి తదితర అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయండి

**- తేదేపామండల అధ్యక్షులు మద్దనకుంటప్ప**



తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప

**గుడిబండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

జిల్లాలోని నీటి ప్రాజెక్టుల సందర్శన కోసం విచ్చేస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప మండల తేదేపా నాయకులు, కార్యకర్తలను కోఆరరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా 3వ తేదిన గురువారం మధ్యాహ్నం 2 గంటలకు పెనుకొండ నియోజకవర్గంలోని గొల్లపల్లి రిజర్వాయర్, కియా కార్ల కంపెనీ పరిశీలంచడానికి వస్తున్న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేఆయలని గుడిబండ మ ండల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని కోరారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ 143వ జయంతి ఉత్సవాలు

**- నాటకరంగానికి బళ్లారి రాఘవ ఎనలేని సేవ చేశారు - ఆర్డీఓ మధుసూదన్**

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 2 ప్రభాతవార్త**

తెలుగు నాటక రంగ ప్రముఖు లు బళ్లారి రాఘవ నాటకరంగానికి ఎనలేని సేవ చేశారని ఆర్డీఓ మధు సూదన్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని రెవెన్యూ భవనంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ 143వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ మధుసూదన్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ప్రత్యేక ఆహ్వానితు లుగా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఆనంద్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్, నాటక కళాకారులు, పుర ప్రముఖులు, కలెక్టరేట్ సిబ్బంది, పర్యాటక శాఖ సిబ్బంది పాల్గొన్నా రు. అనంతరం ఆర్డీఓ మాట్లా డు తూ బళ్లారి రాఘవ బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. మహిళలు నాట కరం గంలో ప్రవేశించడానికి ఎంతో తో డ్పా టు న ందించారన్నారు. మహాత్మాగాంధీని సైతం తన నాటక కళతో మెప్పించారని, ఇతర దేశాల్లో కూడా తన ప్రదర్శనలు నిర్వహించి నాటకరంగ ప్రతిభను చాటారని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగేశ్వర్‌రెడ్డి, మేనేజర్ పి.వి దీపక్, అపర్సెంట్ మేనేజర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



బళ్లారి రాఘవ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఆర్డీఓ

# మీ అభిమాన తారలు కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న సరికొత్త షో..

**- ఫ్యామిలీ నెంబర్ 1 ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు మీ జీ తెలుగులో..**




మీ జీ తెలుగులో..ప్రసారం కానున్న సరికొత్త షో..ఫ్యామిలీ నెంబర్ 1

**అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగు ప్రేక్షకులను అలరించేలా సరికొత్త కాన్సెప్ట్‌తో రియాలిటీ షోలను అందిస్తున్న ఛానెల్ జీ తెలుగు. ఆదివారం మరింత వినోదాన్ని అందించడానికి సూపర్ క్వీన్, లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ వంటి షోలతో అలరించిన జీ తెలుగు ఈ వారం నుంచి మరో సరికొత్త షోతో మీ ముందుకు రానుంది. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి సందడి చేయనున్న షో ఫ్యామిలీ నెంబర్-1 ప్రముఖ యాంకర్ రవి, రోహిణి హోస్ట్ చేయనున్న ఈ షోలో ఎనిమిది సెలబ్రిటీ కుటుంబాలు పాల్గొనున్నాయి. ప్రేక్షకులకు అందులేని వినోదాన్ని అందించడానికి సిద్ధమైన ఫ్యామిలీ నెంబర్ ఆగస్టు 6న ప్రారంభమై ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు, మీ అభిమాన ఛానల్ జీ తెలుగులో ప్రసారం అవుతుంది. కామెడీ పంచులు, అదిరిపోయే టైమింగ్‌తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకునే రవి, రోహిణి హోస్ట్ చేస్తున్న ఫ్యామిలీ నెంబర్-1లో ఎనిమిది సెలబ్రిటీ ఫ్యామిలీస్ కలిసి కొన్ని ఛాలెంజింగ్ గేమ్స్‌లో తలపడుతున్నాయి. అన్ని కుటుంబాలు ఆసక్తికరమైన పేర్లతో ఈ షోలో పోటీదారులుగా అలరించేందుకు సిద్ధమయ్యాయి. కమెడియన్ ధన్‌రాజ్ తన కుటంబంతోపాటు, ప్రముఖ బుల్లితెర నటులు సిద్ధు, విష్ణు ప్రియ సీనియర్ హీరోయిన్ రాశితో కలిసి, ప్రముఖ నటి శ్రీలలిత తన కుటుంబంతోపాటు ఏకనాథ హారికతో కలిసి, నటి మహేశ్వరి తన కుటుంబంతోపాటు అర్జున్ అంబటితో కలిసి, విలక్షణ నటుడు ప్రితేష్ తన కుటుంబాలతోపాటు అప్పారావు జోడితోకలిసి, ప్రముఖ నటుడు కౌశల్ మండా తన కుటుంబంతోపాటు ప్రభాకర్‌జోడితో కలిసి, పాపులర్ సింగర్ కృష్ణచైతన్య అండ్ మృదుల జంట సాకేత్ జోడితో కలిసి, యాంకర్ ధరణి ప్రియ తన కుటుంబంతోపాటు సోహెల్‌తో కలిసి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ కుటుంబాలు వారం వారం సరికొత్త టాస్క్‌లో పాల్గొటూ వినోదాన్ని పంచడంతోపాటు తమ జీవితాల్లోని ఒడిదుడుకులు, తాము ఎదుర్కొన్న పరిస్థితులు, సాధించిన విజయాలను ప్రేక్షకులతో పంచుకోనున్నాయి. ఈ కుటుంబాల్లోని సభ్యులు తమ ప్రేమకథలు, ఎదుర్కొన్న కష్టనష్టాలతోపాటు మరెన్నో ఆశ్చర్యకరమైన సంగతులను ప్రేక్షకులతో పంచుకుంటారు. ఈ షో ద్వారా ప్రతి కుటుంబ బలం, బంధం, వారి మధ్యనున్న అనుబంధం ప్రేక్షకులకు పరిచయం కానున్నాయి. ఈ ఆదివారం ప్రసారం కాన్ను లాంచ్ ఎపిడిసోడ్ ఆద్యంతరం ప్రేక్షకులకు మూడు గంటలపాటు వినోదం పంచుతుంది. కంటెస్టెంట్ ఫ్యామిలీల అదిరిపోయే ఎంట్రీ, సెలబ్రిటీల అద్భుతమైన ప్రదర్శనలతోపాటు వారి పరిచయం ఫ్యామిలీ నెంబర్ 1 మొదటి ఎపిసోడ్‌ను ఆసక్తికరంగా సాగేలా చేస్తాయి. అంతేకాదు, త్వరలో విడుదలకాబోతున్న ఉస్తాద్ చిత్ర బృందం కూడా ఈ షోలో పాల్గొని సందడి చేయనుంది. కడుపుబ్బా నవ్వించే కామెడి పంచులతోపాటు మైమరపించే డాన్సు, ఆటలు, పాటలతో కూడిన ఫ్యామిలీ నెం.1 ఆరంభ ఎపిసోడ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగనుంది. ఫ్యామిలీ నెంబర్ 1 అని అనిపించుకోవడానికి ఎనిమిది కుటుంబాలు సాగించే వినోదభరితమైన సరదా సమరాన్ని మీరు చూసి ఆనందించండి.

# జడ్పిలో ఉద్యోగుల పదోన్నతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం

**- జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ - 9 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు**



నియామక పత్రాలను అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగుల పదోన్నతులకు తమ పాలక వర్గం అత్యధిక ప్రాధా న్యత ఇస్తోందని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తున్న 9 మంది జూనియర్ అసిస్టెంట్లకు సీని యర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పిస్తూ బుధవారం జడ్పి చైర్మన్ చేతులు మీదుగా నియామక పత్రాలు అందించారు. పదోన్నతి పొందిన వారిలో సుద ర్శన్‌రెడ్డి, గణేష్‌బాబు, సాధిక్, దాదాఖల ందర్, శ్రీనివాసరావు, సుంకన్న, చౌడేశ్వరి, కేశవ, కిరణ్‌కుమార్‌లు ఉన్నారు. వీరికి త్వరలోనే సీనియర్ అసి స్టెంట్లుగా పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉద్యోగులు జడ్పి చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలియజేసి సన్మానించారు. కార్యక్ర మంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డితోపాటు జడ్పి కార్యాలయ ఏ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి పట్టణాధ్యక్షులు రజాక్ కుటుంబానికి అండగా ఉంటాం



రజాక్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న టిడిపి కౌన్సిలర్లు

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పట్టణాధ్యక్షులు రజాక్ కుటుంబానికి అండగా వుంటామని టిడిపి కౌన్సిలర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాక్‌ను మంగళవారం రాత్రి అక్రమంగా అరెస్ట్ చేసి పట్టణ పోలీసుస్టేషన్‌లో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారన్నారు. విషయం తెలుసుకున్న వారు రజాక్ నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి రజాక్ కుటుంబసభ్యులతో మాట్లాడి అండగా వుంటామని చట్టపరంగా ముందుకు వెళతామని వారికి హామి ఇవ్వడం జరిగింది.

# యాడికి ఎస్ఐకి ఘనసన్మానం



ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**యాడికి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని రాయల చెరువు గ్రామంలోని పీర్లచావిడి ఆవరణలో మొహరం వేడుకలు విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించిన పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ యాడికి ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డికి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. యాడికి మండల వ్యాప్తంగా మొహరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించడంలో ఎస్ఐ ఎప్పటికప్పుడు తన సిబ్బందిని జాగరూకతతో వ్యవహరించేలా తర్ఫీదు ఇవ్వడం, కొన్ని ప్రణాళికలు రచించుకుని ఘర్షణలకు పాల్పడే వారిని ముందస్తుగా కౌన్సెలింగ్ ఇవ్వడంతో ఈ వేడుకలు ప్రశాంతంగా జరిగినట్లు యాడికి, రాయలచెరువు, చందన గ్రామాల ముజావర్లతో పాటు భక్తులు తెలిపారు.

# రెడ్డి కులస్తులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేదిలేదు

**-దళితులకు న్యాయం, రెడ్డి కులస్తులకు అన్యాయమా ?**

**-ఆడబిడ్డపై అఘాయిత్యానికి పాల్పడుతున్నా భరించాలా**

**-అన్యాయంగా, అక్రమంగా వ్యవహరిస్తే నక్సలిజం చేస్తాం**

**-ఏపి రెడ్డి సంఘం**

**పుట్లూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త**



నిరసన తెలుపుతున్న దృశ్యం

రెడ్డి కులస్తులకు అన్యాయం జరిగితే ఉపేక్షించే ప్రసక్తేలేదని, ఆడబిడ్డలపై అఘాయిత్యానికి పాల్పడితే చూస్తూ ఊరుకోమని ఏపి రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గత మూడు రోజుల క్రితం మండలంలోని ఎస్.గూడూరు గ్రామంలో చోటు చేసుకున్న ఘటనపై ఏపి రెడ్డి సంఘం స్పందించి గ్రామంలో పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో రెడ్డి, బిసి, మైనార్టీ కుటుంబాల బాలికలకు, మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రెడ్డి జాతికి ఉన్న చరిత్ర ఏజాతికి లేదని, పది మందికి అన్నం పెట్టేవాడు రెడ్డి, గ్రామాల్లో కానీ మండల కేంద్రాల్లో కానీ ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, పోలీసుస్టేషన్ల నిర్మాణం కొరకు అత్యధికంగా రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు మాత్రమే స్థలాలను విరాళంగా ఇచ్చిన ఘనత వారికే దక్కుతుందన్నారు. కానీ ప్రస్తుతం రెడ్డి సామాజిక వర్గం భిక్షం ఎత్తుకొనే విధంగా వ్యవస్థ తయారైందన్నారు. ఎస్.గూడూరు గ్రామంలో ఓ మైనర్ బాలికపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని నిందిస్తే వారిపైనే ఎస్సీ, ఎస్టి కేసులు నమోదు చేసిన ఘటనలు చూస్తుంటే మహిళలు, బాలికలకు ప్రభుత్వం ఏమి రక్షణ కల్పిస్తుందో గమనించాలన్నారు. ప్రభుత్వాలు, అధికారులు రెడ్డి సామాజిక వర్గంతో పాటు బిసి, మైనార్టీలపై అన్యాయంగా అక్రమంగా వ్యవహరిస్తే నక్సలిజం ప్రారంభించడానికి వెనుకాడమన్నారు. అదే దళిత వర్గాల ఆడబిడ్డలకు ఇలాంటి పరిస్థితి ఏర్పడితే అధికారులు, పోలీసులు ఇలాగే వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. దళితులు తమ ఇళ్లలోకి వచ్చి మహిళలపై బలత్కారానికి పాల్పడినా వారిని కొట్టవద్దు, తిట్టవద్దు, వారిని దూషించడం తప్పు మాకు తెలియచేయండి అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్నారు. రెడ్డి సామాజిక వర్గంతో పాటు బిసి, మైనార్టీ వర్గాలను కలుపుకుని ఎస్సి, ఎస్టి అట్రాసిటీ చట్టాలను రద్దు చేసేలా ఉధృతం చేస్తామన్నారు. అనంతరం విద్యార్థులపై అక్రమంగా నమోదు చేసిన ఎస్సి, ఎస్టి కేసులు ఎత్తివేయాలని ఏ.కొండాపురం - అనంతపురం ప్రధాన రహదారిపై బుధవారం బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. సంఘటనా స్థలానికి తాడిపత్రి, అనంతపురం రూరల్ డిఎస్‌పిలు గంగయ్య, వెంకటశివారెడ్డిల నేతృత్వంలో పెద్దఎత్తున పోలీసు బలగాలను మోహరించి వారికి సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. బాలికను వేధింపులలకు గురిచేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేశామని పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బయపరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, జెఎసి కార్యదర్శి శేషాద్రి, భీమేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శపాఠశాలలో మిగిలిన సీట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

**యల్లనూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని చిలమకూరు వద్ద వున్న ఆదర్శ పాఠశాలలో వివిధ తరగతులకు సంబంధించి మిగిలిన సీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ వెంకటపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వతరగతిలో 71 సీట్లు, 7వ తరగతిలో 57 సీట్లు, 8వ తరగతిలో 42, 9వ తరగతిలో 41 సీట్లు ఖాళీగా వున్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 4వతేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి సంబంధించి ఎంపిసి గ్రూపులో 35 సీట్లు, బైపిసిలో 40 సీట్లు, సిఇసిలో 30 సీట్లు, ఎంఇసిలో 40 సీట్లు ఖాళీగా వున్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 10వతేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఆదర్శ పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# కళాకారులను సన్మానించడం కళను ప్రోత్సహించడం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త**



సన్మానం నిర్వహిస్తున్న దృశ్యం

కళాకారులను సన్మానించడం కళలను ప్రోత్సహించడం అని వక్తలు పేర్కొన్నారు. లలిత కళాపరిషత్‌లో కళా ప్రపూర్ణ బళ్లారి రాఘవ 143వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డిప్యూటి మేయర్ కె. విజయభాస్కర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ చైర్మన్ హరిత రాజగోపాల్, పరిషత్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి పద్మజ, సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కళాకారులను కళారంగాన్ని అందరూ ఆదరించాలన్నారు. బళ్లారి రాఘవ మన అనంతపురం జిల్లా వాడు కావడం మన అదృష్టం, ఆయన నాలుగు బాషల్లో అనర్గళంగా నాటకాలకు జీవం పోశారన్నారు. రాఘవ జీవిత విషయాలను కొనియాడారు. లలిత కళాపరిషత్ ప్రతి కళాకారుడిని, కళలను ప్రోత్సహించడంలో భాగంగా అవార్డులు ఇస్తూ వున్నారన్నారు. అనంతరం పౌరాణిక నాటకాల్లో ఎస్.లక్ష్మినారాయణ, డి.చిదంబరెడ్డి నాటక రంగంలో తమదైన శైలిలో పాత్రలను పోషిస్తూ హృదయాలను దోచుకున్నారు. వారికి బళ్లారి రాఘవ అవార్డును, శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. సమాజానికి ఎన్నో విషయాలు తెలుపుతూ సాంఘిక నాటకాలను అద్భుతంగా ప్రదర్శించిన ఎం.అరుణ్‌బాబు, అబ్దుల్‌ఖాదర్‌లకు బళ్లారి రాఘవ అవార్డులను ప్రదానం చేశారు.

# అనాధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన సేవాసంస్థ



అంత్యక్రియల్లో పాల్గొన మే ఐ హెల్ప్ యు సభ్యులు

**యాడికి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండలంలోని రాయలచెరువు గ్రామంలో నివసిస్తున్న లక్షుమ్మ అనే ఓ వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. ఆమె బాగోగులు వేదవతి పాఠశాల యాజమాని నాగేంద్ర చూస్తుండేవారు. లక్షుమ్మ కొన్ని రోజుల కిందట నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. అయినవాళ్లు ఎవరు లేకపోవడంతో వేదవతి పాఠశాల యజమాని నాగేంద్ర యాడికి ఫౌండేషన్ సహాయ సహకారాలు కోరారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు బడిగించల వేణు, పల్లా ఆంజనేయులు, చందగాని దృవనారాయణ, మెటికల్ చెన్నయ్య, కాంతమ్మ, రామమోహన్, జొన్నల వెంకటేష్, సాకరే శంకరప్ప, యాడికి నుండి రాయలచెరువు గ్రామానికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

# మహిళల ఆరోగ్యమే ఇంటిల్లిపాదికి శ్రేయస్కరం

**- టిహెచ్‌ఆర్ కిట్ల పంపిణీలో ఎంపిపి, జెడ్పిటిసి**


టిహెచ్‌ఆర్ కిట్లను అందజేస్తున్న ఎంపిపి, జెడ్పిటిసిలు

**బత్తలపల్లి, ఆగష్టు 2 ప్రభాతవార్త :** మహిళలు ఆరోగ్యంగా వుంటేనే ఆ ఇంటిల్లిపాది ఆరోగ్యంగా వుంటారనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం కింద గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు అందిస్తున్నారని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధలు అన్నారు. బుధవారం స్థానిక భారతి మండల సమాఖ్య కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భవతులు, బాలింతలకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి, జెడ్పిటిసిలతో పాటు ఎంపిడిఓ కార్యాలయ సూపరిండెంట్ శ్రీదేవి, సిహెచ్ఓ రాజశేఖర్‌లు హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు గర్భవతులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలలో భోజనం వండి పెట్టేవారన్నారు. దీనివలన కొందరు కేంద్రానికి వచ్చేందుకు ఇబ్బందులు పడుతుండడం గమనించిన ముఖ్యమంత్రి వారికి ఇంటివద్దకే పౌష్టికాహారానికి అవసరమైన సరుకులు అందించే టేక్ హో రేషన్ కార్యక్రమం తీసుకువచ్చారన్నారు. గర్భవతులు, బాలింతలు కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా వుండాలన్నారు. మహిళలు ఆరోగ్యంగా వుంటేనే కుటుంభమంతా ఆరోగ్యంగా వుంటారన్నారు. ముఖ్యంగా గర్భవతులు పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డఎదుగుదల బాగుండి సుఖప్రసవం జరుగుతుందన్నారు. అదే బాలింతలు తీసుకుంటే తల్లిపాలు సంవృద్ధిగా లభించి బిడ్డ ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడతాయన్నారు. టిహెచ్‌ఆర్ కిట్‌లో 3కేజీల బియ్యం, 1కేజీ కందిపప్పు, అర లీటరు నూనె. 25 కోడిగుడ్లు, 5లీటర్ల పాలు, కేజి అటుకులు, 2కేజీల రాగిపిండి, 250 గ్రాముల చొప్పున బెల్లం, ఎండు ఖర్జూరం, వేరుశనగ చిక్కీలు వుంటాయన్నారు. గర్భవతులు, బాలింతలు క్రమం తప్పకుండా నెలనెల అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి ఈ కిట్‌ను పొందాలన్నారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు కిట్‌లు పంపిణి చేశారు. బత్తలపల్లి ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు, ఆయాలకు రెండు జతల యూనిఫారంలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు దేవమణి, లలితమ్మ, చంద్రమ్మ, కో ఆర్డినేటర్ ఓబుళమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం


తల్లిపాల వారోత్సవ ర్యాలి నిర్వహిస్తోన్న దృశ్యం

**బత్తలపల్లి, ఆగష్టు 2 ప్రభాత వార్త :** బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని ఎంపిపి బగ్గిరి త్రివేణి, జెడ్పిటిసి కోటి సుధలు అన్నారు. బుధవారం ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన బిడ్డకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. సరైన పౌష్టికాహాం తీసుకుంటే పాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. తల్లిపాలు స్వచ్ఛమైన, కల్తీలేని ఖర్చులేనివన్నారు. డబ్బాపాలతో బిడ్డకురోగనిరోధకశక్తి క్షీణిస్తుందన్నారు. బిడ్డపుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డపుట్టినప్పటి నుండి ఆరు నెలల పాటు తల్లిపాలు తాగించాలన్నారు. తరువాత అనుబంద పోషకాహారం అందించాలన్నారు. అంతకు ముందు తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు చంద్రమ్మ, దేవమణి లలితమ్మతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మున్సిపల్ కార్యాలయం ముట్టడి..


ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న మహిళలు

**మడకశిర టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త :** పట్టణంలో చౌటిపల్లి దళిత వాడలో నెల రోజులనుంచి తాగునీటి సరఫ రాకావడం లేదని చెవిటిపల్లిలో నివసిస్తున్న మహిళలు ఖాళీ బిందెలతో మున్సి పల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం ఆకాలనీ మహిళలకు సిపిఎంపార్టీ నాయకుడు రామాంజినేయులు, సిపిఐ తాలూకా అధ్యక్షులు పవిత్రలు మద్దతు తెలిపారు. ఆ కాలనీలో రోడ్డు సదుపాయం కూడా సరిగా లేదని తెలిపారు. విద్యుత్ ఫోల్‌లకు దీపాలు కూడా తెలిపారు. మహిళలతో సమస్యలను తెలుసుకుని సిపిఎం పార్టీ నాయకుడు రామాంజినేయులు, సిపిఐ పవిత్రలు మున్సి పల్ కమిషనర్‌తో సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిష్కారం చెయ్యని యెడల మున్సి పల్ కార్యాలయానికి తాళం వేసి ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు రత్నమ్మ, అక్కమ్మ, శివమ్మ, రామాంజమ్మ, భాగ్యమ్మ, ముత్తమ్మ, నరసమ్మ, అరుణమ్మ, అశ్వత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మరో దఫా సిఎం కావాలని పాదయాత్ర

**- ఘనస్వాగతం పలికిన వైకాపా శ్రేణులు**


పాదయాత్రకు ఘనస్వాగతం పలుకుతున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మరో దఫా సిఎం కావాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ కార్యకర్త జిలాన్‌బాష చేపట్టిన పాదయాత్ర బుధవారం గుత్తికి చేరడంతో ఆ పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. మార్కాపురం నుండి ఇచ్ఛాపురం వరకు 4600 కిలోమీటర్ల మేర అతడు పాదయాత్ర చేపట్టారు. తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు నుండి గుత్తికి చేరడంతో పార్టీ శ్రేణులు గాంధీచౌక్ వద్ద సంబరాలు చేశారు. అతనికి పార్టీ పట్ల వున్న నిబద్దతను పార్టీ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్‌ఛైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌ఛైర్‌పర్సన్ వరలక్ష్మియాదవ్, పార్టీ కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సి లర్లు ఫారుక్, హసీనా, వెంకటరమణ, నాయకులు షఫి, సునీల్, సికిందర్‌బాష, రవూఫ్, బింగి బాబు, సునీల్, అబ్దుల్, రంగస్వామి, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేయించుకున్నవారు అడ్మిషన్ కౌన్సిలింగ్‌కు హాజరుకండి

**-ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్ ఎల్.నాగరాజు**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో రెండవ విడత ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకొని సర్టిఫికేట్లు వెరిఫికేషన్ చేయించుకున్న అభ్యర్థులు 3వ తేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు పట్టణంలోని గాంధీ బజార్‌లోగల ఐటీఐలో జరిగే అడ్మిషన్ల కౌన్సి లింగ్‌కు హాజరుకావాలని కళాశాల ప్రిన్సి పాల్ ఎల్.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ 10వ తరగతి మార్కుల జాబితా, టీసీ, స్టడీ, కాస్టు సర్టిఫికేట్లు, ఆధార్‌కార్డుతోపాటు కౌన్సి లింగ్‌కు హాజరుకావాల్సి ఉంటుందన్నారు.

# దొంగ ఓట్లతో గెలవాలన్నదే మాజీ ఎమ్మెల్యే విశ్వ ప్రయత్నం

**-టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్**


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ తదితరులు

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** దొంగ ఓట్లతో గెలవాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కుట్ర చేస్తున్నారని టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ అన్నారు. పట్టణంలోని తన నివాసగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ప్యాపిలి నాగేంద్ర, చాబాల ఎర్రిస్వామి, లింగమూర్తిలతో కలిసి మాట్లాడారు. ఓటమి భయంతోనే మాజీ ఎమ్మెల్యే ఓట్లను తొలగించాలని ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశారన్నారు. ఇదివరకే దాదాపు 6,000 ఓట్లను తొలగించేందుకు ఆయన కుట్ర చేయగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ గుర్తించి విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేయగా ఉన్నతాధికారులు వచ్చి విచారణ చేసి విడపనకల్లు మండలం చీకలగుర్కి గ్రామానికి చెందిన ఇద్దరు బీఎల్‌ఓలను సస్పెండ్ చేసి ఓటర్ల జాబితాపై ప్రత్యేక బృందాల ద్వారా విచారణ జరిపారన్నారు. ఈక్రమంలోనే టీడీపీ రాష్ట్ర పార్టీ అప్రమత్తమై రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఉదంతాలపై సమగ్ర వివరాలు సేకరించి ఉద్దేశపూర్వకంగా తొలగించిన ఓటర్ల వివరాలతో ఎన్నికల సంఘానికి పిర్యాదు చేసిందన్నారు. దీంతోనే ప్రస్తుతం జరుగుతు న్న డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో బీఎల్‌ఓలతోపాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు చెందిన బీఎల్‌ఏలు పాల్గొనేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. దీన్ని కంటగింపుగా భావించిన మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గంలో 7,500 ఓట్లను తొలగించాలని ఎన్నికల సంఘానికి పిర్యాదు చేసి అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి కేవలం రెండు రోజుల్లోనే వెరిఫికేషన్ పూర్తిచేయాలని అతి జరూరుసర్క్యులర్ ఇప్పించా రన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఆధారాలతో బయట పెట్టారన్నారు. డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల పూర్తీ వివరాలు సేకరిస్తున్నపుడు ప్రత్యేకించి ఫలానా ఓటర్లను తొలగించమని మాజీ ఎమ్మెల్యే జాబితాలతో పిర్యాదు చేయడం చూస్తే ఆయనకు ఓటమి భయం పట్టుకుందని స్పష్టమౌతోందని ఆయన ఎద్దేవా చేశారు.

# టేక్ హోమ్ రేషన్ ద్వారా జిల్లాలో 35,536 మందికి ప్రయోజనం

**-కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఐసీడీఎస్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి**


గర్భవతులు, బాలింతలకు ఇంటివద్దకే రేషన్ సరుకులు అందిస్తున్న ఐసీడీఎస్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు కాబడిన 35,536 మంది గర్భవతులు, బాలింతలకు ప్రయోజనం చేకూరుతుందని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ ప్రాజెక్టు డైరెక్టర్, ఉరవకొండ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి అన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సాయంత్రం వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని పీడీ జిల్లా పీడీ కార్యాలయం నోడల్ అధికారి వనజాక్షితో కలిసి ప్రారంభించి వారికి రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీడీ బి.ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత, పోషకాహార లోపం నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటికే పోషకాహారాన్ని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని లబ్దిదారులు, గర్భిణులు, బాలింతలకు ఇంటికే సంపూర్ణ పోషణ కిట్స్ (టీహెచ్‌ఆర్) ద్వారా మూడు కిలోల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో వంటనూనె, 13 కోడిగుడ్లు, 2.5 లీటర్ల పాలు, రెండు కిలోల రాగిపిండి, కిలో బియ్యం అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల వేరుశెనగ చిక్కిలు, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, మూడో శుక్రవారం 12 కోడిగుడ్లు, 2.5 లీటర్ల పాలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజమ్మ, మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది నాగమణి, జ్యోతి, శ్వేతనాగు తదితరులు పాల్గొన్నారు.

**రాకెట్ల గ్రామంలో...** మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ ఇంటివద్దకే రేషన్ కిట్లను 65 మంది గర్భవతులు, బాలింతలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివమ్మ, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పవనకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తేదేపాతోనే ప్రజలకు బంగారు భవిత


తేదేపా నేతలు ఇంటింటా ప్రచారం చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీతోనే ప్రజలకు బంగారు భవిత వుంటుందని సమగ్రాభివృద్ధి జరుగుతుందని ఉద్యోగ అవకాశాలు వుంటాయని పార్టీ మండల ఇన్‌చార్జ్ హరినాథ్‌గౌడ్ పేర్కొన్నారు. మున్సి పాలిటీలోని ఆర్ఎస్ డివిజన్ దళితవాడలో బుధవారం టిడిపితోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తేదేపా ప్రకటించిన మినీమేనిఫెస్టో ద్వారా మహిళల అభివృద్ధి జరుగుతుందని, రైతులకు పెట్టుబడి లభిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో సంపద సృష్టించి ప్రగతి పథాన తీసుకెళ్లే సత్తా చంద్రబాబునాయుడుకే వుందన్నారు. ఒక్కసారి జగన్‌కు అవకాశం ఇచ్చి ప్రజలు తప్పిదం చేశారన్నారు. భవిష్యత్తులో అలాంటి దుష్పరిణామం తలెత్తకుండా వుండాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు రవిశంకర్‌గౌడ్, బద్రివలి, టౌన్‌బ్యాంకు అధ్యక్ష, ఉపాధ్యక్షులు అబ్దుల్‌జిలాన్, కృష్ణ, ఎస్‌టి సెల్ రాష్ట్ర కార్యదర్శి కోనేటి గోవిందు, మాజీ మార్కెట్‌యార్డుఛైర్మెన్ శ్రీనివాసయాదవ్, పార్టీ ఇన్‌చార్జ్ ఈశ్వరయ్య, జక్కా వీరన్న, టైలర్ బాష, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసంచేసి రాగి వస్తువుల చోరి

**-పెన్నహోబిళం, కోనాపురం గ్రామాలవద్ద ఘటనలు**

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెన్నహోబిళం, కోనాపురం గ్రామాలవద్ద తోటల్లో ఏర్పాటైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసిన దొంగలు అందులోని రాగివస్తువులను ఎత్తుకెళ్లారని బాధితులు హనుమంతు, జమ్మన్నలు తెలిపారు. బుధవారం ఉదయం తోటలవద్దకు వెళ్లి చూడగా ధ్వంసమైన ఖాళీ ట్రాన్స్‌ఫార్మర్లు కనిపించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తమ తోటల్లో టమోటా, బీరకాయలు, వేరుశెనగ పంటలు పెట్టామని ట్రాన్స్‌ఫార మ్మర్లు లేకపోవడంతో వాటికి నీరు పెట్టడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. చోరీలపై బాధితులు ఉరవకొండ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.

# గర్భిణీలు బాలింతలకు సంపూర్ణ పోషణ


సంపూర్ణ పోషణ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసి


సామూహిక శ్రీమంతాలు జరుపుతున్న దృశ్యం

**అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** అగళి ఉన్నత పాఠశాల ఆవరణలో గర్భిణీలు, బాలింతల కోసం ప్రత్యేకంగా వైఎష్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుకా కామరాజు, జడ్పిటిసి ఉమేష్, ఎంపిడిఓ నరేంద్రకుమార్‌లు మాట్లాడుతూ.. ప్రభుత్వం గర్భిణీలకు, బాలింతలకు మంచి బలిష్టమైన పోషకాహార కిట్లను అందజేస్తున్నారని, దీని వల్ల పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందన్న ఉద్దేశ్యంతో కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో 3 కెజిల బియ్యం, 11 కోడిగుడ్లు, 250 లీటర్ల పాలు, చిక్కిలు, వీటితోపాటు వైఎస్ఆర్ కిట్లను కూడా అందజేశారు. అందులో 2 కెజిల రాగి, బెల్లం, ఖర్జూరా, అటుకులు, చిక్కి లాంటివి అందులో ఉంచి కిట్లను అందజేశామని తెలిపారు. ఇలాంటి మంచి పోషకాలను గర్భిణీలు, బాలింతలు బుజిస్తే పిల్లలు ఆరోగ్య వంతంగా ఉంటారని, అదే విధంగా బాలింతలు కూడా ఇలాంటి వాటిని సేవిస్తే ఆరోగ్యంగా ఉంటారన్న ఉద్యేశ్యంతో ప్రభుత్వం వినూత్నంగా ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంతోపాటు గర్భిణీలకు సామూహిక సీమంతాలను కూడా జరిపించారు. బుధవారం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్రకుమార్, డాక్టర్ గాయత్రి, జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, మండల ఉపాధ్యక్షులు ఓనమ్మ విమలఆరాధ్య, సర్పంచు లక్ష్మమ్మ, ఎంపిటిసి రంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్ఐ గుర్రన్న, ఆసుపత్రి సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# తల్లి పాల వారోత్సవం ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

**అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అగళిలో బుధవారం ఎంపిడిఓ నరేంద్రకుమార్, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతిల ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలపై ర్యాలీ నిర్వహించారు. తల్లి పాల ప్రాధాన్యతను, ఆవశ్యకతను వివరించారు. ఉద్యోగస్తులైన తల్లులు కూడా తల్లిపాలనే కొనసాగించాలని నినాదాలు చేశారు. తల్లిపాలు అమృతంతో సమానం అని దాని ప్రాధాన్యతను గుర్తించి పిల్లలను పాలిచ్చి ప్రోత్స హించాలన్నారు.

# ఆర్డిటి ఆధ్వర్యంలో ఎర్రచందనం మొక్కల పెంపకం


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిటి సభ్యులు

**గుడిబండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సిసిగిరి పంచాయితీలో ఆర్డిటి సంస్థ వారు 177 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పొలాల గట్ల మీద దాదాపు వెయ్యి ఎర్రచందనం మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ సభ్యులు మాట్లాడుతూ.. పొలం గట్లపై నాటే ప్రతి ఎర్రచందనం మొక్కను రైతులు కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ంటేషన్ టెక్నికల్ డైరెక్టర్ బీరలింగప్ప, ఆర్డిటి వ్యవసాయ అధఙకరి హిమవంతు, ఎస్టీఓ రమణ, ఎంపిటిసి రామచంద్ర, ఈడిసి సభ్యులు సిద్దప్ప, సురేష్, విజయమ్మ, మంజమ్మ, సన్నీరప్ప, మాలాశ్రీ, మడకశిర ఎస్జీటి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# కరికెరలో టేక్ హోం రేషన్ కార్యక్రమం


కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**గుడిబండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కరికెర పంచాయితీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంపూర్ణ పోషకాలు భాగంగా టేక్ హోం రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణీ స్త్రీలు చిన్నారులకు ఇంటి వద్దకే సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ కార్యక్రమంలో సర్పంచు గౌరమ్మ పాల్గొని ప్రభుత్వం అందిసుత్న్న టేక్ హోంరేషన్ పథకాన్ని ప్రతి బాలింతలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకుని రక్తహీనత భారిన పడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచు గోవిందప్ప, ఎండియు జిల్లా ఉపాధ్యక్షులు బోరన్న, విఆర్ఓ నరసింహమూర్తి, అంగన్‌వాడీ కార్యకర్తలు నగీన, సునిత కవిత లక్కమ్మ, శివమ్మ, హనుమక్క తదితర మహిళలు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు తరలి రండి

**అగళి, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గురువారం గొల్లపల్లి రిజర్వాయర్, కియా పరిశ్రమ సందర్శనార్థం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు విచ్చేస్థారని, ఈ కార్యక్రమానికి అగళి మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, ఆర్ఐ గుర్రన్న తెలిపారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

**అమరాపురం, ఆగష్టు 2, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నేడు పెనుకొండ నియోజకవర్గంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌ను,కీయా కార్ల కంపెనీని పరిశీలించడానికి మధ్యహ్నం 2 గంటలకు విచ్చేస్తున్నట్లు మండల టీడీపీ కన్వీనర్ గణేష్,మండల ప్రధాన కార్యదర్శి గౌడనకుంట జయరామప్ప,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్‌లు తెలిపారు.మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తరలి రావాలని వారు కోరారు.

# బెంగుళూరు వెళ్లి ఫించన్ అందించిన వాలంటీర్


ఫించన్ అందజేస్తున్న దృశ్యం

**అమరాపురం, ఆగష్టు 2, ప్రభాతవార్త:** మండల పరిధిలో హాలుకూరు గ్రామ సచివాలయ పరిధిలోని చిట్నడుకు గ్రామ వాసి గురులింగప్ప అనే వ్యక్తి గొంతు నొప్పితో నెల రోజులుగా బెంగళూరులోని వైదేహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందుకు గ్రామ వాలంటర్ డి.సి.రమేష్ సొంత ఖర్చులతో వెళ్లి ఫించన్ అందజేడం పట్ల ప్రజలు అభినందించారు.

# గర్భిణీలకు పౌష్టిక ఆహారం చాలా ఉపయోగం

**- కౌన్సిలర్ కోటిరెడ్డి సుజాత**


కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**ధర్మవరం,ఆగష్టు 2,ప్రభాతవార్త:** గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారం ఎంతో ఉపయోగకరంగా ఉండటమే కాకుండా చక్కటి ఆరోగ్యాన్ని కూడా ఇస్తుందని 29వ వార్డు కౌన్సి లర్ కోటిరెడ్డి సుజాత.ఆ వార్డు ఇంచార్జ్ బాల్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం సందరయ్య నగర్ అంగన్వాడి సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహార సామాగ్రిని బాలింతలకు,గర్భిణీలకు పంపిణీ చేశారు.సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు తమ ఆరోగ్యం పట్ట జాగ్రత్తలను వహించాలని,నిర్లక్ష్యంగా ఉండరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగన్వాడి సిబ్బంది,మహిళా పోలీస్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఆదాయానికి, అభివృద్ధికి ప్రజలు సహకరించాలి

**- మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న**


మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం,ఆగష్టు 2,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలందరూ పురపాలక ఆధాయానికి,పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనట బండి శేషన్న తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని పలు కాలనీలలో కమిషనర్ పర్యటించారు.అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఇంటి పన్నులను సకాలంలో చెల్లించాలని,పన్ను చెల్లించని వారందరూ కూడా చెల్లించాలని తెలిపారు.పన్నుల విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధి సహకరించాలని తెలిపారు.పట్టణ ప్రజల సమస్యలపై తాము ఎప్పుడు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నిపల్ మేనేజర్ ఆనంద్,సచివాలయ ఆడ్మిన్,కార్యదర్శులు,వీఆర్వోలు అమినిటిష్ సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అమరావురం,ఆగష్టు 2,ప్రభాతవార్త:** మండల పరిధిలో శివరం గ్రామం నందు ఆరోగ్య కార్యకర్తలు మరియు అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్స వాలపై ర్యాలీని గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎఎన్ఎం వన్నూరక్క, ఎంఎల్‌హెచ్‌పి మోబినాభి మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు రోగ నిరోధక శక్తి రావడానికి గంటలోపే ముర్రపాలు తాపించాలని వారు పేర్కొన్నారు.ఆరు నెలల వరకు తప్పక తల్లి పాలు త్రాగించాలని డబ్బా పాలు వద్దు తల్లి పాలే ముద్దు అనే వినాధం చేస్తూ ర్యాలీ నిర్వహించారు,ఈ కార్యక్రమం నందు అంగన్వాడి కర్యాకర్తలు రామక్క,కావ్య, నాగరత్నమ్మ,భాగ్యలక్ష్మి, కరియమ్మ, పుట్టరంగమ్మ,గంగమ్మ, రాధమ్మ,ప్రమీలలు పాల్గొన్నారు.

# జగనన్న పౌష్టిక ఆహారం వైఎస్ఆర్ పిహెచ్ఆర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**- జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి**


వైఎస్ఆర్ కిట్ల పంపిణీ దృశ్యం

**అమరావురం, ఆగష్టు 2,ప్రభాతవార్త:** మండల పరిధిలో కె.శివరం గ్రామం నందు జగనన్న గోరుముద్ద మరియు పౌష్టిక ఆహారం వైఎస్ఆర్ పిహెచ్ఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు.ఈ కార్యక్రానికి ముఖ్య అతిథిలుగా జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,సర్పంచ్ చిత్తప్ప,విఆర్ఓ చంద్రశేఖర్,అంబరీష్ బాబు,ఎఎన్ఎం వన్నూరక్క తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భవతులు,బాలింతలకు సౌష్టిక ఆహారం అందించాలనే సంకల్పంతో జగనన్న గోరు ముద్ద కార్యక్రమం, పాలామృత కార్యక్రమాలను మరియు వైఎస్ఆర్ కిట్లు ప్రతి నెల అందించున్నట్లు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాల్య వివాహలను ఆరికట్టాలని ఆయన కోరారు.సర్పంచ్ సమక్షంలో కిట్లను పంపిణి చేశారు.ఈ కార్యక్రమం నందు అంగన్వాడి కార్యకర్తలు, రామక్క, కావ్య, నాగరత్నమ్మ ,కరియమ్మ, భాగ్యలక్ష్మి,పుట్టరంగమ్మ, గంగమ్మ, రాధమ్మ, ప్రమీలాలతో పాటు హెత్త్ అసిస్టెంట్ మోబినాభిలు పాల్గొన్నారు. ఆదువిధంగా చిట్నడుకు గ్రామంలో వైఎస్ఆర్ కిట్ల పంపిణి కార్యక్రమం అంగన్వాడి కార్యకర్తలు కల్పనా,రుద్రమ్మల సమక్షంలో జరిగింది.

# 10న మండల సర్వసభ్య సమావేశం

**అమరాపురం,ఆగష్టు 2,ప్రభాతవార్త:** మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 10వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు.ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిదులు హాజరుకావాలని ఆయన కోరారు.

# వాయిదా వేసిన పంచాయతీ సమావేశాన్ని త్వరగా నిర్వహించండి

**- పంచాయతీ కార్యదర్శికు వినతిపత్రం అందించిన వార్డు సభ్యులు**


పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు పిర్యాదు చేస్తున్న వార్డు సభ్యులు

**ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త :** గత జూన్ 23న అర్థాంతరంగా వాయిదా వేసిన పంచాయతీ సాధారణ సమావేశాన్ని నెలరోజులు దాటిపోయినా నిర్వహించలేదని వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, యం.రామాంజినేయులు, మీనుగ రవి బుధవారం పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత జూన్ 23న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి సమావేశానికి సభ్యులందరూ హాజరై సంతకాలు చేసిన వెంటనే జగనన్న సురక్ష కార్యక్రమం సమావేశం ఉందంటూ అర్థాంతరంగా సమావేశాన్ని వాయిదా వేసి వెళ్లిపోయారన్నారు. అయితే ఇప్పటి వరకు మళ్లీ సమావేశం ఏర్పాటు చేయలేదని ఒక వైపు సీజినల్ వ్యాధులు ప్రబలుతుండగా మరోవైపు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భవన నిర్మాణాలకు అనుమతులు కూడా పెండింగ్‌లో ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమైన అంశాలు చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందని వీలైంత త్వరగా సమావేశం ఏర్పాటు చేయాలని ఈఓకు కోరడం జరిగిందని వివరించారు.

